www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 7 అక్టోబర్ 2025

ప్రైవేట్ స్కూల్స్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చౌదరి

ప్రజాశక్తి-గండేపల్లి

ఎపి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీగీతం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ వివిఎస్‌పి చౌదరి ఆదివారం విజయవాడలో ఒక ఫంక్షన్ హాల్లో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్య రాజు చౌదరిని ఘనంగా సత్కరించారు. కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా పాలిక నరసింహమూర్తి, తోటకూర వెంకటేశ్వర రావు ఎన్నికయ్యారు. వివిఎస్‌పి చౌదరి మాట్లాడుతూ సంఘ సభ్యులందరికీ అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు, సుందర రామ శర్మ, రాష్ట్ర నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఇంధన బంకుల్లో నిబంధనలేవీ..

- పెట్రోలు, డీజిల్ నాణ్యతపై అనుమానాలు
- అరకొర వసతులే దిక్కు
- అధికారుల పర్యవేక్షణ కరువు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జిల్లాలో ఉన్న పలు పెట్రోల్ బంకుల యాజమాన్యాలు పూర్తిస్థాయిలో నిబంధనలు పాటించడం లేదు. బంకుల్లో కనీస వసతులు కల్పించాల్సి ఉన్నా లాభాలే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ నాణ్యత విషయంలో అనేక బంకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు అనేకం వెల్లువెత్తుతున్నాయి. మోసాలకు పాల్పడుతూ వినియోగదారులను బోల్తా కొట్టిస్తూ జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారుల తీరుపైనా అవినీతి వ్యవహారాలపైనా అనుమానాలు వినియోగదారుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

నిబంధనలకు నీళ్లు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రధానంగా హెచ్‌పి, ఇండియన్ ఆయిల్, భారత్ కంపెనీలకు చెందిన సుమారు 300 బంకులు ఉన్నాయి. మెజారిటీ బంకు యజమానులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలేమీ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. నిర్దిష్టంగా కొన్ని ప్రమాణాలు పాటించాల్సి ఉంది. వినియోగదారులకు పెట్రోల్ బంకుల్లో మంచి నీళ్లు అందుబాటులో ఉంచాలి. వాహనాలకు గాలి సౌకర్యం కల్పించాలి. టాయిలెట్ వాడుకోవడానికి అవకాశం ఇవ్వాలి. శుభ్రంగా ఉంచాలి. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచాలి. అందులో విధిగా మందులు ఉండాలి. పెట్రోలు, డీజిల్ కల్తీ జరపకూడదు. పెట్రోల్, డీజిల్ కొలతలు తేడాలు లేకుండా చూసుకోవాలి. బంకుల్లో పనిచేసే సిబ్బంది వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పెట్రోలు బంక్ యజమానిపై, సిబ్బందిపై ఫిర్యాదు చేయడానికి, పెట్రోలు సరఫరా చేసే సంస్థకు ఫిర్యాదు చేసే విధంగా ఫోన్ నెంబర్లు కనిపించేలా ఏర్పాట్లు చేయాలి. ఇలా అనేక నిబంధనలను పాటించాల్సి ఉంది. వీటిపై అధికారులు పదే పదే హెచ్చరిస్తున్నా యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు.

అరకొర తనిఖీలకే పరిమితమా...?

చాలా చోట్ల తాగునీరు అందుబాటులో ఉండడం లేదు. కనీసం మరుగు దొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండడం లేదు. సిబ్బంది మాత్రమే వినియోగించుకునే విధంగా ఉంచుతున్నారు. వాహనాలకు గాలి కూడా పెట్టే సదుపాయాలు కూడా కల్పించడం లేదు. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించకుండానే ఉన్న వారిపైనే పని ఒత్తిడి పెంచుతున్నారు. పెట్రోల్, డీజిల్ నాణ్యత, కొలతలను పరిశీలించడమే కాక అక్కడ మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అన్నది కూడా నిత్యం అధికారులు తనిఖీలు నిర్వహించాల్సి ఉంది. కానీ మామూళ్ల మత్తులో తనిఖీలు అరకొరగానే సాగిస్తున్నారన్న విమర్శలు వారిపై వినియోగదారుల నుంచి తరచూ వినిపిస్తున్నాయి.

ఇవీ నిబంధనలు

బంకుల వద్ద విద్యుత్ తీగలు బయటకు కనిపించకుండా ఉండాలి. హైటెన్షన్ విద్యుత్ తీగలు లేకుండా చూసుకోవాలి. పెట్రోల్ వేసే పంపుల వద్ద డ్రై కెమికల్ పౌడర్ (డిసిపి), ఫామ్ ఎక్స్‌టింగ్విషర్, బకెట్లలో ఇసుక, నీరు నింపి విధిగా ఉంచాలి. 6 పైపుల నుంచి ఆపై పంపులు ఉన్న పెద్ద బంకుల్లో 50 కేజీల కెపాసిటీ గల డిసిపి, 10 వేల లీటర్ల కెపాసిటీ గల నీటి ట్యాంకు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని సౌకర్యాలు ఉండాలి. ప్రతి బంకుకు మూడు వైపుల ఆరడుగుల ఎత్తున ప్రహరీ ఉండాలి. వాహనాల చక్రాల్లో గాలిని సరి చూడాలి. తక్కువయితే ఉచితంగా నింపాలి. జాతీయ రహదారిపై ఉన్న బంకుల్లో ప్రయాణికుల సౌకర్యార్థం విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి అత్యవసరంగా చికిత్స అందించేందుకు ప్రథమ చికిత్స, మందులు అందుబాటులో ఉంచాలి. ఇంధన నాణ్యతను పరిశీలించేందుకు హైడ్రో ధర్మా మీటరును అందుబాటులో ఉంచాలి. వాహన చోదకులు అడిగితే ఇవ్వాలి. పెట్రోల్ పరిమాణాన్ని కొలిచే పరికరాలను వాహనదారుల కోసం అందుబాటులో ఉంచాలి. ఉచితంగా అందించే సేవలపై బంకు ఆవరణలో విధిగా బోర్డు ఏర్పాటు చేయాలి. అనేక బంకుల్లో ఇటువంటి సౌకర్యాలు ఎక్కడా కనిపించవు. వీటిపై ఆయా యాజమాన్యాలకు సూచనలు ఇవ్వడంతో బాటు వీటిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది.

స్వచ్ఛ ఆంధ్రా-2025 అవార్డుల ప్రదానం

అవార్డులను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్

ప్రజాశక్తి-కాకినాడ

ఆరోగ్యం, ఆహ్లాదం వెల్లివిరిసే ఆదర్శ సమాజ సాధన లక్ష్యంగా స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా ఉద్యమాన్ని నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పిలుపు ఇచ్చారు. సోమవారం స్థానిక రాజా ట్యాంక్ సమీపంలో గోదావరి కళాక్షేత్రం ఆడిటోరియంలో జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్రా-2025 అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, మున్సిపల్ కమిషనర్ భావన విశిష్ట అతిథులుగా హాజరై జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన సంస్థలు, శాఖలు, వ్యక్తులకు స్వచ్ఛాంధ్ర-2025 అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లా రాష్ట్ర స్థాయిలో రెండు, జిల్లా స్థాయిలో 15 కేటగిరీలలో 50 అవార్డులు అందుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు అంకితభావం, పోటీతత్వంతో కృషి చేసిన వారందరినీ ఆయన అభినందించారు. స్వచ్ఛతా లక్ష్యాల సాధనకు కృషి చేసిన వారిని అభినందిస్తూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో మరింత మంది చురుకుగా పాల్గొనేందుకు స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏటా నిర్వహిస్తోందన్నారు. ఈ సంవత్సరం సాధించిన అవార్డుల స్ఫూర్తితో వచ్చే సంవత్సరం మరిన్ని ఎక్కువ అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ పరిశ్రమల కేటగిరిలో అవార్డు అందుకున్న ఎలైట్ ఇన్‌స్ట్రుమెంట్స్ సంస్థను, స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్ కేటగిరిలో అవార్డు అందుకున్న వెంకటాపురం డా.బిఆర్ అంబేద్కర్ గురుకులం సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ జె.నరసింహ నాయక్, డిఇఒ పి.రమేష్, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆలీ, మెప్మా పీడీ ప్రియంవద, జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.శీనివాసరావు, కాకినాడ ఎడిసి సుధాకర్, ఎంహెచ్‌ఒ డాక్టర్ పృథ్వి, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం కోసం సిపిఎం రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - కాజులూరు

గొల్లపాలెం-కుయ్యేరు రోడ్డు నిర్మాణం చేపట్టాలని మెయిన్ రోడ్డులో ఉన్న వంతెనల నిర్మాణాలు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో చేదువాడ పంచాయతీ వద్ద సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎం.రాజశేఖర్, మండల కన్వీనర్ వల్లు రాజబాబు మాట్లాడారు. పదేళ్లకు పైగా గొల్లపాలెం-కుయ్యేరు రోడ్డు పాడైందని, చేదువాడ పంట కాల్వ వంతెన, కాజులూరు మురుగు కాల్వ వంతెన పాడయ్యాయని, మండలంలో రోడ్లన్నీ శిథిలమైనప్పటికీ పదేళ్ల నుంచి రోడ్లు సరిగా వేయని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వం రోడ్లు వంతెనల గురించి పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం కూడా ఈ సమస్యలను పరిష్కరించ లేదని, దానికోసం దశలవారీగా సిపిఎం, ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. వెంటనే ఈ రోడ్డు, వంతెనల నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంజా సూరిబాబు, మాజీ సర్పంచ్ పెంకే సూర్యనారాయణ, కురుపూడి భూచక్రం, గంజా అప్పారావు, దంగేటి శ్రీనివాసులు, పిల్లి నాగేశ్వరరావు, గంజా కామేశ్వరి, గంజా సుబ్బలక్ష్మి, కురుపూడి సత్యవతి, దంగేటి నాగమణి, పాలిక పద్మావతి పాల్గొన్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

అర్జీదారుల సమస్యలు వింటున్న జెసి రాహుల్ మీనా

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పిజిఆర్‌ఎస్ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెసి రాహుల్ మీనా, డిఆర్‌ఒ జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, ఇతర అధికారులతో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. పలు అంశాలకు చెందిన మొత్తం 418 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరం పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్‌కు పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆందోళనలో పాల్గొన్న వైద్యులు

మద్దతు ఇవ్వాలని పిహెచ్‌సి వైద్యుల విజ్ఞప్తి

ప్రజాశక్తి - సామర్లకోట

తమ న్యాయమైన కోర్కెల సాధనకు గత నెల 26 నుంచి రాష్ట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు ప్రజలు అర్థం చేసుకుని తమకు మద్దతు ఇవ్వాలని వేట్లపాలెం పిహెచ్‌సి వైద్యులు ఒక లేఖలో కోరారు. దశలవారీ ఆందోళన అనంతరం ఈ నెల మూడో తేదీ నుండి విజయవాడలో విధులు బహిష్కరించి రాష్ట్ర స్థాయి ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న నిరాహార దీక్షలు తదితర ఆందోళనలో పాల్గొంటున్నట్లు డాక్టర్ పార్దేశ్, డాక్టర్ భవ్యశ్రీ, డాక్టర్ శివ ప్రసాద్, డాక్టర్ రోజా తెలిపారు.

సత్యదేవుని హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం వీర వెంకట స్వామి హుండీల లెక్కింపు ద్వారా రూ.1.48 కోట్ల ఆదాయం లభించింది. సోమవారం కొండపైన ఇఒ వీర్ల సుబ్బారావు, చైర్మన్ ఐవి రోహిత్ ఆధ్వర్యంలో సిబ్బంది 35 రోజుల్లో వివిధ హుండీల ద్వారా వచ్చిన కానుకలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బాబూరావు అధికారులు సిబ్బంది వ్రత పురోహితులు పాల్గొన్నారు.

అందరికీ తాగునీటి భద్రతే లక్ష్యం

సభలో ప్రసంగిస్తున్న చీఫ్ ఇంజనీర్ ఇషాన్ బాషా

ప్రజాశక్తి - సామర్లకోట

జల జీవన్ మిషన్ ద్వారా రానున్న మూడేళ్ళలో తాగునీటి పథకాలు పూర్తి చేసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజనీర్ ఇషాన్ బాషా సూచించారు. ప్రజలందరికీ తాగునీటి భద్రత కల్పించాలన్న ఉద్దేశంతో గ్రామ, మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. నీటిపారుదల విభాగం ఎఇలు, డిప్యూటీ ఎంపిడిఒలకు ఈ అంశంపై తొలి బ్యాచ్ శిక్షణ తరగతులను సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో సోమవారం ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో ప్రమాణాలు పాటించని ఆర్‌ఒ కేంద్రాల నీటి వాడకం బాగా పెరిగిపోయిందన్నారు. దీని వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఈ శిక్షణ తర్వాత తాగునీటి సరఫరా, నాణ్యత మెరుగుపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యంలో కీలకమైన తాగునీటి పథకాల నిర్వహణలో భాగస్వాములు సమన్వయంతో పని చేయాలని శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ కెఎన్‌వి.ప్రసాదరావు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో తాగునీటి శుద్ధి యూనిట్లను వారు పరిశీలించారు. తొలి బ్యాచ్‌లో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన 40 మంది మూడు రోజుల శిక్షణ తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు. ఈ నెల 6 నుంచి 17 వరకూ బ్యాచ్‌ల వారీగా 402 మందికి ఈ శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. వీరి తర్వాత గ్రామ స్థాయి అధికారులైన ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు కూడా శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ అబ్దుల్ మదీన్, రిటైర్డ్ ఎస్‌ఇ ఉమాశంకర్, పెద్దాపురం డిఇ స్వామి, ఇ.శ్రీరామ్, ఇటిసి వైస్ ప్రిన్సిపల్ జి.రమణ, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేవస్థానం ఇఒపై ఎంఎల్‌ఏ దాట్ల ఆగ్రహం

ఇఒ సోమరాజుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంఎల్‌ఏ

ప్రజాశక్తి -తాళ్లరేవు

ఉప్పంగల పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఇఒ కర్రి సోమరాజుపై ముమ్మిడివరం ఎంఎల్‌ఏ దాట్ల సుబ్బరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ ప్రాంగణంలో సోమవారం ఆయన ఆలయ అభివృద్ధికి విడుదల అయిన నిధులు, అనుమతులు లేకుండా ఆలయ ప్రాంగణంలోని కొబ్బరి చెట్ల తొలగింపుపై సమీక్షించారు. ఆలయ అభివద్ధికి నిధులు విడుదలైతే తనకు ఎందుకు చెప్పలేదని ఇఒను నిలదీశారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, గ్రామస్తులు, నాయకులకు సమాచారం లేకుండా కొబ్బరి చెట్లు ఎవరు తొలగించారని ప్రశ్నించారు. తొలగించిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని చెప్పినా ఎందుకు చేయలేదని అడిగారు. ఇఒ సోమరాజు సరైన సమాధానం చెప్పకపోవడంతో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఇఒను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో కొబ్బరి చెట్లు అభివృద్ధి పనులకు అడ్డులేదని అలాంటి చెట్లు తొలగించడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ఆయన వెంట డిసి చైర్మన్ వేగేశ్న భాస్కరరాజు, టేకుమూడి లక్ష్మణరావు, టిడిపి మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి), సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు టిల్లపూడి నాగేశ్వరరావు, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి మోపూరి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ శాఖ శంకరుడు, గుత్తాల మహాలక్ష్మి పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న సభ్యులు

ఘనంగా కమ్యూనిటీ రిఫిల్లింగ్ గ్రూప్

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

స్థానిక రమణయ్యపేట చేంజెస్ స్వచ్ఛంద సంస్థ భవనంలో కమ్యూనిటీ ఎఆర్‌టి.రీఫిల్లింగ్ గ్రూప్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ టిబి. అధికారి డాక్టర్ ఎస్.చలమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ప్రారంభించినట్టు తెలిపారు. కమ్యూనిటీకి చెందిన హెచ్‌ఐవి వ్యాధిగ్రాస్తులై నిస్సహాయస్థితిలో ఉన్న మహిళలకు, ట్రాన్స్‌జెండర్స్‌కు అనుకూలమైన వాతావరణం ఉండేవిధంగా చూడాలని సూచించారు. మందులు వాడేవాళ్ళకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళే శ్రమ తగ్గుతుందన్నారు. కొంత మేర ఛార్జీలు కూడా కలసి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.బాలాజీ, జి.రామానాయుడు. డాక్టర్ ఐ.రత్నమణి, వైద్యాధికారి, సి.చంద్రమౌళి, చేంజెస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రాజెక్ట్ మేనేజర్ పి.దుర్గ భవాని, క్రైసిస్ కమిటీ సభ్యులు బి.రామలింగశర్మ, అకౌంటెంట్ శివ, ఎఎన్‌ఎం సునీత, నాగదుర్గ, నారాయుడు, సరోజ, గాయత్రి, సుశీల పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సెంట్రల్ జైళ్లు కిటకిట

• 3,764 మంది ఉండాల్సినచోట 4,988 మంది ఖైదీలు

రంగరాయలో సూపర్ స్పెషాలిటీ బ్లాక్

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్రంలోనే ఎంతో ప్రాముఖ్యత ఉన్న కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత పార్లమెంట్ సమావేశాల్లో కాకినాడ జిజిహెచ్‌ను ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన పథకంలో చేర్చి అభివృద్ధి చేయాలని కోరగా, ఈ పథకం ద్వారా కేవలం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అభివద్ధి పనులు మాత్రమే ఆర్థిక సహాయం అందజేస్తామని కేంద్రం స్పష్టం చేసిందన్నారు. దీనికనుగుణంగా కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీని పిఎంఎస్‌ఎస్‌వై పథకంలో చేర్చి 330 పడకల సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇటీవల కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను కోరినట్టు తెలిపారు. ఆర్‌ఎంసిలో ఏటా 250 మంది ఎంబిబిఎస్, 203 మంది పీజీ, 10 మంది సూపర్ స్పెషాలిటీ నిపుణులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ప్రత్యేకంగా సూపర్‌స్పెషాలిటీ బ్లాకు లేకపోవడం వల్ల జనరల్ మెడిసిన్, సర్జరీ విభాగాలపై భారం పడుతోందన్నారు. కార్డియాలజీ, న్యూరో సర్జరీ, ఆంకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, క్రిటికల్ కేర్ విభాగాలతో కూడిన 330 పడకల సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణం కోసం ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు ప్రభుత్వ ఐటిఐ ఆవరణలో 3.24 ఎకరాలు, క్యాన్సర్ సెంటర్ కు 0.30 ఎకరాలు కేటాయించినట్టు కేంద్రమంత్రికి వివరించామని తెలిపారు.

పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సిబ్బంది

కరప ఎంపిడిఒ కృష్ణమూర్తి మృతి

ప్రజాశక్తి -కరప

కరప ఎంపిడిఒ బి.కృష్ణ గోపాల్ (61) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. గత నెల 19న ఆయన కరప ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించారు. చేరిన కొద్దిరోజులకే ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సలాది శ్రీనివాసరావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, సూపరింటెండెంట్ ఎల్.నరసింహారావు, సీనియర్ అసిస్టెంట్ టి.సుబ్రహ్మణ్యం తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



పురస్కారం అందుకుంటున్న డాక్టర్ దివ్య

గురజనాపల్లి ఆయుర్వేద ఆసుపత్రికి అవార్డు

ప్రజాశక్తి-కరప

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛ హాస్పిటల్స్ కేటగిరీలో మండలంలోని గురజనాపల్లి ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్‌కు అవార్డు లభించింది. సోమవారం కాకినాడ గోదావరి కళాక్షేత్రంలో అవార్డుల ప్రదానోత్సవంలో ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ బి.దివ్య జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, ప్రజాప్రతినిధుల ద్వారా ఈ అవార్డును అందుకున్నారు. జిల్లాస్థాయి ఈ అవార్డు లభించడం పట్ల డాక్టర్ దివ్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ హాస్పిటల్ విభాగంలో తమ ఆయుర్వేద వైద్యశాలకు గుర్తింపు రావడంపై సంతోషంగా ఉందన్నారు. ఇది తమ సిబ్బంది, గ్రామస్తుల సమిష్టి కృషితో సాధ్యమైందన్నారు. ప్రభుత్వం ఈ విధంగా అవార్డులు ప్రకటించడం మరింత ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. వివిధ దశలలో ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించి పారదర్శకంగా అవార్డు ప్రక్రియ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఆసుపత్రి ఆవరణలో ఔషధ మొక్కలను పెంచుతున్నామన్నారు. త్వరలో పంచకర్మ చికిత్సలు అందుబాటులోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. తమ ఆసుపత్రి ద్వారా కరప, కాజులూరు మండలానికి ఆయుష్ సేవలు అందుతున్నాయని, ప్రతి రోజు ఉదయం వైద్యశాలలో, గ్రామ హైస్కూల్లో పిల్లలకు ఉచితంగా యోగా శిక్షణ అందిస్తున్నారని, ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఆయుష్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ షాజాద్ ఆలీ, ఎన్ఎస్.కృష్ణమూర్తి, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైసిపి డిజిటల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-శంఖవరం

మండలంలోని అన్నవరంలో వైసిపి డిజిటల్ పోస్టర్‌ను పార్టీ నాయకులు సోమవారం ఆవిష్కరించారు. పార్టీ ప్రత్తిపాడు ఇన్‌ఛార్జి ముద్రగడ గిరిబాబు ఆదేశాల మేరకు పార్టీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కలిసి స్థానిక సర్పంచ్ కుమార్ రాజా ఈ డిజిటల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ డిజిటల్ యాప్ ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులపై, జరుగుతున్న అన్యాయలపై పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలిపారు. వైసిపి నాయకులు శెట్టిబత్తుల కుమార్ రాజా, ఈగల అప్పారావు, సరమర్ల మధుబాబు, అడపా సోమేశ్, సుకురు గుర్రాజు, ఆశిన శ్రీనివాస్, గణేశుల బాబ్జి, సింగంపల్లి రాము, యాళ్ల భాస్కరరావు, కూనిశెట్టి మాణిక్యం పాల్గొన్నారు.

మూర్తి, పద్మజ దంపతులకు అంతర్జాతీయ అవార్డ్

ప్రజాశక్తి - సామర్లకోట

అవార్డులు అందుకున్న దంపతులు

ఎ వాక్ త్రూ ఎడ్యుకేషన్ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన 'మోస్ట్ ఇన్స్పిరేషనల్ టీచర్ ఆఫ్ ద ఇయర్-2025 అవార్డుకు ఉప్పాడ కొత్తపల్లి జెడ్‌పి పాఠశాల ఉపాధ్యాయిని యాళ్ల పద్మజ, మూలపేట జెడ్‌పి పాఠశాల ఉపాధ్యాయుడు నల్లం అచ్యుత రామచంద్రమూర్తి దంపతులు ఎంపికయ్యారు. కోవిడ్ మహమ్మారి ముందు తర్వాత విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులు, సవాళ్లు, పరిష్కారాలు వంటి అంశాలపై అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సదస్సుల్లో వీరి ప్రసంగాలు, ఆచరణాత్మక పద్ధతులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో అక్టోబర్ 5న అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆన్‌లైన్ ద్వారా వారికి అవార్డులు ప్రదానం చేశారు.

పత్తి ఎండిపోవడంతో రైతుల ఆందోళన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పత్తి పంట పిందె, కాయ దశల్లో ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సోమవారం పిఠాపురం పాడా కార్యాలయంలో పిజిఆర్ఎస్‌లో పీడీ పి.వేణుగోపాలరావుకు చేబ్రోలు పత్తి రైతులు దూళిపూడి సత్యనారాయణ ఓరుగంటి సూర్యచంద్ర శేఖర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 300 ఎకరాల్లో 250 మంది రైతులు వేద కంపెనీ ప్లాటినం పత్తి విత్తనాలు ప్యాకెట్ రూ.900 ఇచ్చి రూ.800 రైతుల నుంచి తీసుకుని ఇచ్చిన విత్తనాలు వాడి పంట వేశామని తెలిపారు. రెండు నెలల 15 రోజులు కావస్తున్నా పెరుగుదల లేకుండా పిందె, కాయ దశల్లో పత్తి పంట ఎండిపోతోందని, విత్తనాలు సరఫరా చేసిన షాపు యజమానిని అడిగినా సరైన సమాధానం రాలేదని తెలిపారు. 15 రోజుల క్రితం కంపెనీ ప్రతినిధులు వచ్చి పరిశీలించినా ఇప్పటివరకూ ఎటువంటి చర్యలూ చేపట్టలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు పత్తి రైతులు ధూళిపూడి వెంకట్రావు, కర్రి బాబ్జి, వెలుగు శ్రీను పాల్గొన్నారు.



పాడా కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న పత్తి రైతులు

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న 12 మంది అరెస్టు

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలో మార్గని వెంకటేశ్వరరావు ఫామ్ హౌస్ వద్ద పేకాట ఆడుతున్న 12 మందిని రాజానగరం పోలీస్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఎస్ఐ పి.నారాయణమ్మ తెలిపిన వివరాల మేరకు.. పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు చేశామన్నారు. ఈ దాడిలో 12 మంది పేకాడుతూ పట్టుబడ్డారన్నారు. వారి నుంచి రూ.19,840 నగదు, పేకముక్కలు, 9 బైకులు, 9 సెల్ ఫోన్లు, ప్లాస్టిక్ టేబుల్, పది కుర్చీలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

డివైడర్‌ను ఢీకొన్న ఆటో

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లిలో సోమవారం పాసింజర్ ఆటో టైరు పంక్చర్ కావడంతో డివైడర్‌ను ఢీకొని ప్రమాదం తప్పింది. అన్నవరం నుండి పోలవరం వెళ్లేందుకు ప్రయాణికులతో వెళుతున్న ఆటో డివైడర్‌ను ఢీకొని ఆగింది. అదే సమయంలో ఏదైనా లారీ వేగంగా వచ్చి ఉంటే పెను ప్రమాదం జరిగేదని గ్రామస్తులు తెలిపారు. నిత్య ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా నిర్లక్ష్యంగా ఆటోలో పరిమితికి మించి 22 మంది మహిళలతో అంత దూరం ప్రయాణం చేయడాన్ని పలువురు తప్పు పట్టారు.

రోడ్డు ప్రమాదంలో భార్య, భర్త మృతి

ప్రజాశక్తి-రంగంపేట (గండేపల్లి)

రంగంపేట మండలం కోటపాడు ఎడిబి రోడ్డులో సోమవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. సామర్లకోటకు చెందిన కర్రి వీరలక్ష్మి (40), కర్రి గణేష్ (45) బైకుపై రాజమహేంద్రవరం వెళుతుండగా కోటపాడు దాటిన వెంటనే ఎడిబి రోడ్డులో వెనక నుండి కారు ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పెద్దాపురం పోస్టుమార్టం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

బైకు చోరీ కేసులో ఇద్దరికి రెండేళ్ల జైలు

ప్రజాశక్తి - గోపాలపురం

బైకు చోరీ కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరికి రెండేళ్ల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. 2024 ఆగస్టు నెలలో గోపాలపురం బరోడా బ్యాంక్ పక్కన బార్బర్ షాప్ వద్ద తురాయి సత్యనారాయణకు చెందిన బైకును తాడేపల్లిగూడెంకు చెందిన పూలపల్లి శివ సుబ్రహ్మణ్యం, మరపట్ల రాజ్‌కుమార్ దొంగిలించారు. దీనిపై అప్పటి ఎస్ఐ కె.సతీష్‌కుమార్ కేసు నమోదు చేశారు. నిందితులను పట్టుకుని రిమాండ్‌కు పంపించారు. అనంతరం చార్జిషీట్ దాఖలు చేవారు. నేరం రుజువు కావడంతో కొవ్వూరు సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి నిందితులను జైలు శిక్ష విధించారనిఎస్ఐ తలెఇపారు. నిందితులపై పలు పాత కేసులు కూడా ఉన్నాయన్నారు. ప్రాసిక్యూషన్ తరపున సీనియర్ ఎపిపి డి.బాబూరావు వాదనలు వినిపించారన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంఖవరం మండలం ఎస్.జగ్గంపేటకు చెందిన పడాల కుశరాజు(49) గడ్డం లోవ కుమార్ బైకుపై పిఠాపురంలో వెళ్లి తిరిగి వస్తుండగా గొల్లప్రోలు ఇబిసి కాలనీ వద్ద గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో రోడ్డుపై పడిపోయారు దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా కుశ రాజు మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

9 మందిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని కాట్రావులపల్లిలో ఘర్షణలకు పాల్పడుతున్న 9 మందిపై సోమవారం బైండోవర్ కేసు నమోదు చేసినట్టు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. వారిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేసినట్టు పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - కొవ్వూరు

మండలంలోని వాడపల్లికి చెందిన అమలాపురం బాబు(25) ఆదివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సిఐ పి.విశ్వం తెలిపిన వివరాల మేరకు ఫైనాన్స్‌లో తీసుకున్న మోటార్ సైకిల్‌కు సంబంధించిన వాయిదాలు చెల్లించాలని ఒత్తిడి తేవడంతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు. మృతుడు బాబు ఉరి వేసుకున్న సమయంలో ఇంటి వద్ద వృద్ధురాలైన నానమ్మ మాత్రమే ఉందన్నారు. తల్లి గతంలోనే మృతి చెందగా ప్రస్తుతం తండ్రి సత్యనారాయణతో కలిసి ఉంటున్నాడని తెలిపారు. మృతుడి తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-గోకవరం

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని మండలానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు సోమవారం గోకవరం సూర్యా ఫంక్షన్ హాల్లో ఎస్‌టియు గోకవరం మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ పాల్గొన్నారు. ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు డానియేల్‌బాబు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, రాష్ట్ర నాయకులు త్రినాథ్‌బాబు, మండల శాఖ అధ్యక్షులు రమణ శర్మ, కార్యదర్శి నాగేంద్రబాబు, ఎస్‌టి కమిషన్ చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, మాజీ రాజ్యసభ సభ్యులు రత్నబాయి, మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, తమశీల్దార్ రామకృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఎన్‌టిఆర్ విగ్రహం పరిశీలన

ప్రజాశక్తి - యానాం

టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, పుదుచ్చేరి పూర్వ లెఫ్టినెంట్ గవర్నర్ కోన ప్రభాకరరావు విగ్రహాల ఏర్పాటుకు రీజెన్సీ పరిశ్రమలు, విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జిఎన్.నాయుడు శ్రీకారం చుట్టారు. సోమవారం కొత్తపేటలో రూపొందించిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని నాయుడు పరిశీలించారు. యానాం జాతీయ రహదారిని ఆనుకుని మెట్టకూరు బైపాస్, రవి జూనియర్ కళాశాల సమీపంలో ఎన్‌టిఆర్ విగ్రహం, పి.మలవరం వై జంక్షన్ వద్ద కోన ప్రభాకరరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట ఈలప్రోలు విష్ణువర్ధనరావు, చింతా కొండలరావు, రీజెన్సీ పబ్లిక్ స్కూల్ హెచ్‌ఎమ్ టివిఎస్‌ఎస్‌వివి.ప్రసాదరావు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నాయుడు

నేడు కాంగ్రెస్ నాయకుల రాక

ప్రజాశక్తి - యానాం

ఓట్ల చోరీ, ఇతర ప్రజా సమస్యలపై చర్చించేందుకు పుదుచ్చేరి కాంగ్రెస్ ఎంపీ వి.వైదిలింగం, మాజీ మంత్రులు కందసామి, పెద్ద పెరుమాళ్, ఎంఎల్‌ఎ వైద్యనాథన్, మాజీ ఎంఎల్‌ఎ అనంతరామన్ బృందం మంగళవారం యానాం వస్తున్నట్టు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధాని దినేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓట్ల చోరీపై క్యాండిల్ ర్యాలీ నిర్వహించి అనంతరం సాయంత్రం 6 గంటలకు స్థానిక గాజుల గార్డెన్స్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ అభిమానులు తరలి రావాలని ఆయన కోరారు.

చెకుముకి టెస్ట్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -కరప

ఈ నెల 18న నిర్వహించే చెకుముకి టెస్టును జయప్రదం చేయాలని జెవివి మండల బాధ్యులు పి.రాజుబాబు కోరారు. 8, 9, 10 తరగతి విద్యార్థులందరూ చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు అర్హులేనని తెలిపారు. స్కూల్స్ హెచ్‌ఎంలు, సైన్స్ ఉపాధ్యాయులు ఈ పరీక్షను వారి వారి పాఠశాలల్లో జయప్రదంగా నిర్వహించాలని. ఎక్కువ మంది విద్యార్థులు పరీక్ష రాసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. పరీక్ష రాసే విద్యార్థులు సంఖ్య ఈ నెల 10వ తేదీలోగా ఫోన్ ద్వారా తెలపాలని కోరారు. ఇతర వివరాలకు 9492167384 ఫోన్‌లో సంప్రదించాలని కోరారు.

మందు బాబుల జేబులకు చిల్లు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని మద్యం షాపుల యజమానులు మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారు. మద్యం ధరలను ఎంఆర్‌పి రేట్ల కంటే అధికంగా విక్రయిస్తున్నారు. చీప్ లిక్కర్ బాటిల్ రూ.వందకు అమ్మాల్సి ఉండగా రూ.110కు విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మండలంలోని రామవరం బ్రాందీ షాపు వద్ద అధిక రేట్లకు అమ్ముతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి ధరలు నియంత్రించాలని కోరుతున్నారు.

కనకదుర్గ ఆలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి- తాళ్లరేవు

పంచాయతీ కేశవ స్వామి కాలనీ బైపాస్‌లోఉన్న విజయ కనకదుర్గ ఆలయం వద్ద దసరా ముగింపు ఉత్సవాల సందర్భంగా సోమవారం అన్నదానం నిర్వహించారు. తాళ్లరేవు గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్నదానంలో అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ మేరకు ఆలయ కమిటీ ప్రతినిధులు అన్నదానంలో మహిళలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం వైసిపి ఎంపిటిసి మలకల సూర్యారావు ఆధ్వర్యాన సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి ఎంఎం.పల్లంరాజు, ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జెడి శీలం, పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ చైర్మన్ కామన ప్రభాకర్ సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సూరిబాబుతో పాటు పెద్ద బ్రహ్మదేవం గ్రామ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ, ఎత్తిపోతల పథకం అధ్యక్షులు తోటకూర సూర్యప్రకాశరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు మలకల వరాల బాబు, పంచాయతీ వార్డు సభ్యులు, ఎత్తిపోతల పథకం సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు.

పత్తి పంటపై తెగుళ్ల పరిశీలన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పత్తి పంటపై ఆశించిన తెగుళ్లను శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.రాజమణి, డాక్టర్ వి.మనోజ్ కుమార్, డాక్టర్ రాజేష్ చౌదరి, ఎ.సీతారామ శర్మ, ఎన్.విజయకుమార్ సోమవారం పరిశీలించారు. మండలంలోని చేబ్రోలు, తాటిపర్తి, చందుర్తిలో పర్యటించారు. వారు మాట్లాడుతూ పత్తి పంటపై సిజేరియమ్ విల్ట్, ఆకుపచ్చ తెగులు, టొబాకో స్ట్రెక్ వైరస్ ఆశించడం వల్ల మొక్కల ఎదుగుదల లేకపోవడం, పిందె, కాయ దశల్లో ఎండిపోతాయని, మొక్కలు చనిపోతాయని తెలిపారు. పంట నష్టంపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ పర్యటనలో పిఠాపురం ఎడి పి.స్వాతి, గొల్లప్రోలు ఎఒ కెవివి.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ సిబ్బంది రాజా, ఉదయ్, రైతులు రాయి చక్రయ్య, దూలపూడి గణిక రాజు, పెద్దింటి ఏసుబాబు, రాయి పూసలయ్య పాల్గొన్నారు.

పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

నియోజకవర్గంలో వైద్యం పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న 27 నిరుపేద కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులకు రూ.21,28,470 విలువైన చెక్కులను అందజేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెన్నా శివ, బద్ది రామారావు, కొమ్ముల కన్నబాబు, జ్యోతుల పెదబాబు, జువ్విన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా సోనీ

ప్రజాశక్తి - పెద్దాపురం

కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం పట్టణ అధ్యక్షుడిగా తోట కరుణాకర్ (సోనీ) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ తనను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించినందుకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షురాలు షర్మిళ, మాజీ కేంద్రమంత్రి ఎంఎం.పళ్లంరాజు, జిల్లా అధ్యక్షులకు కతజ్ఞతలు తెలిపారు.

పాడా పిజిఆర్ఎస్‌కు 36 అర్జీలు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని పాడా కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పీడీ వేణుగోపాలరావు పాల్గొని ప్రజల నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 36 అర్జీలు అందాయని, వీటిలో రెవెన్యూ 7, మున్సిపల్ 10, పిఆర్ 5, పోలీస్ 3, ఇతరాలు7, ఆఫ్‌లైన్ అప్లికేషన్స్ 4 వచ్చాయన్నారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడా ఎపిడి వసంత మాధవి, ఎంపిడిఒలు, తహశీల్దార్, అధికారులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. మల్లిశాల గ్రామానికి చెందిన మంద్రు ఎర్రబాబు, ఉండు జానకి రామ్ సాయంతో క్యాంటీన్ నిర్వహించగా టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పాల్గొని పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపిపి తోట రవి, కొత్త కొండబాబు, టిడిపి నాయకులు బస్వా వీరబాబు, కోర్పు సాయి తేజ, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాయి సాయి, తదితర నాయకులు, పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో మూడు అర్జీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ శ్రీరమణి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి సమస్యలు పరిష్కారం కోరుతూ మూడు దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను సంబంధిత కార్యాలయాలకు పంపించి వేగవంతంగా పరిష్కరించి అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఎఒ మాధవరావు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాణసంచా తయారీ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-గండేపల్లి

దీపావళి పండుగను పురస్కరించుకొని బాణసంచా సామగ్రి తయారు చేసే కేంద్రాలను సోమవారం సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ఎస్ఐ పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులూ లేకుండా మందుగుండు సామగ్రి తయారీ చేసే కేంద్రాలను ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతులు ఉన్న మందు గుండు సామాగ్రి కేంద్రాలు, వారి కేంద్రాల వద్ద ప్రభుత్వం ఇచ్చిన నిబంధన ప్రకారంగా అన్ని సౌకర్యాలలూ ఉండాలని, లేకుంకటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివనాగు, ఫైర్ ఎస్ఐ రత్నం రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి డిపోకు అవార్డు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం ఆర్‌టిసి డిపోకు జిల్లాస్థాయిలో 'స్వచ్ఛ ఆంధ్ర అవార్డు' లభించింది. ఈ అవార్డును కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ చేతులమీదుగా డిపో మేనేజర్ పేపకాయల భాస్కర్‌రావు అందుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ డిపో కార్మికుల సమైక్య కృషి, క్రమశిక్షణతోనే ఈ అవార్డును సాధించగలిగామని అన్నారు.

రికార్డ్ అసిస్టెంట్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - మండపేట

మండపేట పురపాలక సంఘం రికార్డ్ అసిస్టెంట్ మేడిశెట్టి వెంకటేశ్వరరావు (58) ఆకస్మిక మృతి భాదాకరమని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. బాధ్యతగా పనిచేసే మంచివ్యక్తిని కోల్పోవటం దురదృష్టకరమని అన్నారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్టు సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ తెలిపారు. సోమవారం గొల్లవిల్లి పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ అరిగెల నానాజీ, పంచాయతీ కార్యదర్శి ఎండి షెహన్ షా పర్యవేక్షించారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సర్పంచ్ వాసంశెట్టి సునీత అన్నారు. సోమవారం మండలంలోని మాచర పంచాయతీ కార్యాలయం వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాల కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు, సూపర్‌వైజర్ మాణిక్యం మాటా్లడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎ.వేణి, నాయకులు జి.జయబాబు, జి.తారకృష్ణ, కె.సురేష్‌బాబు, పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి రాహుల్ మీనా అర్జీదారులతో ముఖాముఖీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను డివిజన్ స్థాయి పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సమస్యలపై చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారుల ఇబ్బందులను మానవతాదృక్పథంతో ఆలోచించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 31 మంది అర్జీలను అందించారని ఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి పివిఆర్‌పిబి.ప్రసాద్ పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

మామిడికుదురు జిఎస్‌టి తగ్గింపుపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నగరం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాలెం రమణకుమారి, పంచాయతీ కార్యదర్శి కూనపరెడ్డి సురేష్ మాట్లాడారు. అనంతరం గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాలె సుబ్బారావు, పంచాయితీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** జిఎస్‌టి తగ్గింపుపై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.చిట్టిబాబు, ఐక్యూ ఎసి కో ఆర్డినేటర్ ఎన్.తులసిలక్ష్మి, వాణిజ్య విభాగ అధిపతి ముబిన్ మహమ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు. **రావులపాలెం** స్థానిక రెడ్డి కల్యాణ మండపంలో ఎంపిడిఒ సిహెచ్‌విఎఆర్.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ శ్రీకర్, డిపిఒ డి.శాంతకుమారి, జిల్లా హార్టికల్చర్ అధికారి రమణ, అసిస్టెంట్ జిఎస్‌టి కమిషనర్ సునీల్, వెటర్నరీ ఎడి ఉమామహేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

మొక్కుబడిగా హాజరైన సిబ్బంది

మొక్కుబడిగానే గ్రీవెన్స్

ప్రజాశక్తి-గండేపల్లి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రతి సోమవారం గ్రీవెన్స్ మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని పలువురు అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 11 గంటలైనా సోమవారం గ్రీవెన్స్‌లో కొంతమంది అధికారులు మాత్రమే హాజరయ్యారు. ఎంపిడిఒ, తహశీల్దారు, విద్యాశాఖ, విద్యుత్ శాఖ అధికారులు రావడం లేదని, కేవలం ఆన్‌లైన్ స్క్రీన్ మానిటరింగ్ చేస్తూ కాలక్షేపం చేయడమే తప్ప మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని అక్కడికి వచ్చిన అర్జీదారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని చెప్పినా ఆచరణలో లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 13/2024
O.S. No. 1007/2023

Between:
పడాల వెంకటరమణ -డిక్రీ హోల్డర్
AND
గంగోలు వెంకటకృష్ణ, S/o. గోవిందరావు, 58 సం॥లు, రేషన్ డిపో డీలర్, వేమగిరితోట, కడియం మండలం, తూ॥గో॥జిల్లా -జడ్జిమెంట్ డెటార్

పై నెంబరు పిటీషన్‌లో జడ్జిమెంట్ డెటార్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 14-10-2025వ సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేని ఎడల సదరు పిటీషన్‌ను పరిహారములను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.మహాలక్ష్మి
పి.శ్రీనివాస్, అడ్వకేట్స్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
06-10-25 సెల్: 9640601917

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL, COMMISSION, KAKINADA
C.C. NO. 102/ 2025

Between:
Y.Satyambika ***...Complainant***
AND
Satya Deva Scooters, Rep. By Its Authorized Person, D.No. 6-232, Achimpeta Junction, Pithapuram Road, Kakinada - 533005 Andhra Pradesh ***...1st Opposite Party***

The above complainant filed the above case against you for costs of Battery and for damages and you have to appear before the above Hon'ble Commission **on 21-10-2025 at 11-00 a.m.** and submit your objections if any failing which the case will be disposed off in your absence

G.V.S. Vinayaka Rao
Advocate
Kakinada Kakinada
06-10-2025 Cell: 9848479893

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
E.P. No. 47/2017
O.S. No. 167/2014

Between:
శ్రీ రామేశ్వరస్వామి వారి దేవస్థానం, గున్నేపల్లి అగ్రహారం, rep. by its కార్యనిర్వహణాధికారి ...DHr/వాది
AND
గోసంగి అయ్యప్ప –JDr/ప్రతివాది

వేలం ప్రకటన

పై నంబరు డిక్రీ ప్రకారం DHr/ వాదికి ఇందలి JDr/ ప్రతివాది వలన రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం సదరు JDr/ ప్రతివాది సంపూర్ణ హక్కు భుక్తములో ఉన్న ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 27-10-2025న గం॥ 10.30 ని॥ల** నుండి లగాయితూ వేలం వేయబడును కావున పాటదారులు 1/4 వంతు ధరావతు సొమ్ముతో హాజరు అయ్యి వేలం పాడుకొనవచ్చును. ఇతర వివరములకు శ్రీ కోర్టు వారి అమీనా గారిని గాని, DHr ప్లీడరు నుండి తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరం: ఇదివరలో తూ॥గో॥జిల్లా, ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట సబ్ రిజిస్ట్రీలో చేరిన గున్నేపల్లి అగ్రహారం గ్రామం తాలూకు జి.మెరక ఆర్.ఎస్. నెం. 36/1, ఎ. 0.20 సెంట్లు భూమికి హద్దులు. **తూర్పు:** గోసంగి వెంకటరత్నం భూమి. **పడమర:** పుంత. **ఉత్తరం:** కర్రా సుబ్బలక్ష్మి భూమి. **దక్షిణం:** ముత్తాబత్తుల నరసింహమూర్తి భూమి.

ఇందలి నానావిధ ఫలవృక్షములు, ఈజిమెంటు హక్కులతో సహా.

DHr Value: Rs. 40,000/-
Amin Value: Rs. 4,00,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై)

కళా వెంకట్రావు
DHr తరపు న్యాయవాది, అమలాపురం
సెల్: 9440147955

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
A.S. No. 38/2025

Between:
Kovvuri Sirisha Devi, W/o. late Srinivasa Rao, age 36 years, R/o. Akhil Apartments, Danavaipeta, Rajamahendravaram, E.G.Dist., ***...Appellant***
AND
Gadiyam Lakshminarayana, S/o. Venkataramayya, age 49 years, R/o. D.No. 85-40-4/2, Model Colony, Opp: J.G.Gardens, Rajamahendravaram, E.G.Dist., ***...Respondent***

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 23-10-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వి.ఎస్.ఆర్.ఎస్.నాయుడు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
6-10-25 సెల్: 9966001900

మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. నెం.647/2022
ఓ.యస్. నెం.623/2017

పార్టీలు:-
పెన్మత్స సింధుజ వగైరాలు **...పిటీషనర్లు**
మరియు
దాసర జగదాంబ వగైరాలు **...రెస్పాండెంట్లు**

14. కొల్లెపర రామలక్ష్మి సూర్య భవాని, (భర్త) పవన్ సందీప్, హిందువు, వయస్సు 36 సం॥లు, డోరు నెం. 3-121 రు, ఆంజనేయస్వామి గుడి వెనుక, రావులపాలెం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
20. వాగు రామలక్ష్మి, (భర్త) బుల్లి మల్లంరాజు, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.
21. కోడూరి వీరభద్రమ్మ, (భర్త) శ్రీనివాస గుప్త, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.

పై పిటీషనర్లు మిమ్ములను 1వ మరియు 3వ ప్రతివాదుల యొక్క వారసులుగా చేర్చుటకు జరిగిన జాప్యమును క్షమించమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరుకు గాను ది. 10-10-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 10-10-2025వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై గ్రంథము మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటీషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం.86-11-11/1, వాద్రేవునగర్,
తిలక్ రోడ్డు, రాజమహేంద్రవరం.

మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. నెం.649/2022
ఓ.యస్. నెం.623/2017

పార్టీలు:-
పెన్మత్స సింధుజ వగైరాలు **...పిటీషనర్లు**
మరియు
దాసర జగదాంబ వగైరాలు **...రెస్పాండెంట్లు**

14. కొల్లెపర రామలక్ష్మి సూర్య భవాని, (భర్త) పవన్ సందీప్, హిందువు, వయస్సు 36 సం॥లు, డోరు నెం. 3-121 రు, ఆంజనేయస్వామి గుడి వెనుక, రావులపాలెం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
20. వాగు రామలక్ష్మి, (భర్త) బుల్లి మల్లంరాజు, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.
21. కోడూరి వీరభద్రమ్మ, (భర్త) శ్రీనివాస గుప్త, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.

పై పిటీషనర్లు మిమ్ములను 1వ మరియు 3వ ప్రతివాదుల యొక్క వారసులుగా చేర్చమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరుకు గాను ది. 10-10-2025 తేదీకి వాయిదా అయిఉన్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 10-10-2025వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై గ్రంథము మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటీషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం.86-11-11/1, వాద్రేవునగర్,
తిలక్ రోడ్డు, రాజమహేంద్రవరం.

మహారాజశ్రీ గౌరవనీయులైన రాజమహేంద్రవరం 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. నెం.648/2022
ఓ.యస్. నెం.623/2017

పార్టీలు:-
పెన్మత్స సింధుజ వగైరాలు **...పిటీషనర్లు**
మరియు
దాసర జగదాంబ వగైరాలు **...రెస్పాండెంట్లు**

14. కొల్లెపర రామలక్ష్మి సూర్య భవాని, (భర్త) పవన్ సందీప్, హిందువు, వయస్సు 36 సం॥లు, డోరు నెం. 3-121 రు, ఆంజనేయస్వామి గుడి వెనుక, రావులపాలెం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
20. వాగు రామలక్ష్మి, (భర్త) బుల్లి మల్లంరాజు, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.
21. కోడూరి వీరభద్రమ్మ, (భర్త) శ్రీనివాస గుప్త, హిందువు, వయస్సు 49 సం॥లు, చిరుపురం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా.

పై పిటీషనర్లు పై దావాలో జారీ చేసిన అబెట్‌మెంటును రద్దు చేయమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరుకు గాను ది. 10-10-2025 తేదీకి వాయిదా అయిఉన్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 10-10-2025వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై గ్రంథము మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటీషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం.86-11-11/1, వాద్రేవునగర్,
తిలక్ రోడ్డు, రాజమహేంద్రవరం.

వేలం ప్రకటన
మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు, రాజమహేంద్రవరం
యి.పి. నెం. 55/2023 ఇన్ ఒ.ఎస్. నెం. 52/2017

బిట్వీన్:
సత్తి విజయలక్ష్మి ***-పిటిషనర్/ డి. హెచ్. ఆర్.***
మరియు
కట్టా వెంకటలక్ష్మి ***-రెస్పాండెంట్స్/ జె.డి. ఆర్***

పై నెంబరు యి.పి. నందు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం రెస్పాండెంట్‌కు చెందిన ఈ క్రింది షెడ్యూలు ఆస్తి **ది. 23-10-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. కావల్సిన వారు హాజరు అయ్యి షెడ్యూలు ఆస్తిని పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరం

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్ సబ్ రిజిస్ట్రీ, రాజమహేంద్రవరం అర్బన్ మండలం, రాజమహేంద్రవరం పట్టణం, 23వ వార్డులో గల మంగళవారపుపేట, డోర్ నెం. 23-354, పాత సి.ఎస్. నెం. 42-3-2, కొత్త సి.ఎస్. నెం. 42-3-2/2 గల డాబా ఇల్లుకు కొలతలు, హద్దులు.

1వ ప్రతి:
తూర్పు: కట్టా శ్యామల గారి ఇల్లు మరియు ఇందలి 2వ ప్రతి మరియు నరాల సోమాలమ్మ గారి స్థలము కొంత - 23.3 అ॥. **పడమర:** నరాల సోమాలమ్మ గారి ఇల్లు - 23.3 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇళ్ళ స్థలము - 12.3 అ॥ **దక్షిణం:** రాజవీధి - 12.3 అ॥.

పై హద్దుల మధ్య 31.2/3 చ॥గ॥లు = 26.42 మీటర్లు స్థలము మరియు యీజిమెంట్ హక్కులతో సహా.

2వ ప్రతి:
తూర్పు: నరాల సోమాలమ్మ గారి స్థలము - 3.4 అ॥. **పడమర:** 1వ ప్రతి గోడ - 3.4 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇంటి గోడ - 5.0 అ॥. **దక్షిణం:** నరాల సోమాలమ్మ గారి ఇంటి గోడ, రాజవీధి - 5.0 అ॥

పై హద్దుల మధ్య 1.8/9 చ॥గ॥లు = 1.50 మీటర్లు స్థలము మరియు యీజిమెంట్ హక్కులతో సహా.

3వ ప్రతి:
తూర్పు: ఎమ్.సుబ్బారావు గారి బాత్రూమ్‌ల గోడ - 5.3 అ॥. **పడమర:** మునిని సుబ్బారావు మరియు ఇతరుల ఇళ్ళ స్థలము - 5.3 అ॥. **ఉత్తరం:** కట్టా శ్యామల గారి ఇంటి స్థలము - 6.3 అ॥. **దక్షిణం:** మునిని సుబ్బారావు గారి ఇంటి స్థలము - 6.3 అ॥.

పై హద్దుల మధ్య 3.2/3 చ॥గ॥లులో స్థలము, బాత్రూమ్‌లు, ఇందలి కట్టా వెంకటలక్ష్మి గారికి గల 1/3వ వంతు ఉమ్మడి హక్కు యీజిమెంట్ హక్కులతో సహా.

మొత్తం మూడు ప్రతులు కలిపి 34.7 చ॥గ॥ = 29.01 మీ॥లు విస్తీర్ణం గల స్థలము మరియు ఇందలి 1వ ప్రతి నందు గల డాబా ఇల్లు మరియు 2వ ప్రతి నందు గల యీజిమెంట్ హక్కులు, 3వ ప్రతి నందు గల బాత్రూమ్‌లు నందు హక్కులతో సహా.

బజారు ధర : 14,12,700/-
డి. హెచ్.ఆర్. ధర : 12,00,000/-
జె.డి.ఆర్. ధర : ఇవ్వలేదు
అమీనా ధర : 20,00,000/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

బి.సదాశివరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
6-10-25 సెల్: 9441474932